




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 18 డిసెంబర్ 2025 పేజీలు 8


## ట్రాఫిక్ రహిత సమాజం కోసం

# రాజీ లేని కృషి చేస్తాం...



## పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి అని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు అధికారులతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.

ఈ సందర్బంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని , ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగిందన్న రు. అందులో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై అధికారులు, కార్పొరేటర్ తో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగినది అని తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని అధికారులకు ఆదేశించారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో

భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చర్యలను వెంటనే చేపట్టాలని అన్నారు. అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని.ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అన్నారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని తెలియచేశారు.

## నేర నియంత్రణలో సరిహద్దులు చూడకుండా

# జీరో డిలే విధానంను పక్కాగా అమలు చేయాలి

### -నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ మహా నగర పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ విషయంలో పోలీస్ స్టేషన్ల పరిధులు,కమీషనరేట్ల సరిహద్దులు అడ్డుకాకూడదని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ అన్నారు. బాధితులకు తక్షణమే తగిన న్యాయం అందించేందుకు,నేరం జరిగిన వెంటనే స్పందించేందుకు "జీరో డిలే" విధానాన్ని క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందిగా అమలు చేయాలని ఆయన సూచించారు. మిగతా 3లో

## దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లలో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా బుధవారం మియాపూర్ డివిజన్ పరిధిలోరూ.1 కోటి 77 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రోడ్డు రూ. 45 లక్షలు, టాకీ టౌన్ థియేటర్ రోడ్డు నుండి మియాపూర్ విలేజ్ మసీదు వరకు రూ.95 లక్షలతో,బొల్లారం మెయిన్ రోడ్డు నుండి ప్రజయ్ షెల్టర్ అపార్ట్మెంట్స్ వరకు రూ.37.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా ఎప్పటి కప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఎక్కడైన పెండింగ్ పనులు ఉన్నైట్లైతే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీవాసులకు సూచించారు. అభివృద్ధి పనులలో నాణ్యత లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగింపు..

## తీవ్రంగా ఖండించిన డాక్టర్ కోట నీలిమ



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ తీవ్రంగా ఖండించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని ఆమె ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని.. అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందన్నారు. సికింద్రాబాద్ డీసీసీ ఆధ్వర్యంలో రాంగోపాల్ పేట్ డివిజన్ ఎంజీ రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మిగతా 3లో

# భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారమే మా లక్ష్యం : ఎమ్మెల్యే గాంధీ

## శేరిలింగంపల్లి డివిజన్‌లో కార్పొరేటర్ రాగంతో కలిసి యూజీడీ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో రూ.24 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజి పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ బుధవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో డ్రైనేజి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కట్టుదిట్టంగా పని చేస్తుందని తెలిపారు. అత్యవసరం ఉన్న ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చి నాణ్యతతో పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఏ చిన్న సమస్య అయినా తన దృష్టికి లేదా కార్పొరేటర్ల దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సమస్య లేని, ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ ఆర్ కృష్ణ, డీజీఎం నరేందర్, మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ రాంబాబు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు చాంద్ పాషా, సురభి కాలనీ వాసుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఆర్ వెంకట్ రెడ్డి, సెక్రటరీ సి.వి.భాను, వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఏ జయకృష్ణ, జాయింట్ సెక్రటరీ జితేందర్ రెడ్డి, సలహాదారులు %ం.ఖ% చంద్రశేఖర్, ఆర్ కోదండరామ్, యోగి, లింగ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మల్లేష్, సుబ్బు, సిద్దు, ఆర్ భాస్కర్, ఆర్ కమలాకర్, ఆర్ శ్రీనివాస్, కుమార్, యామిని, కుమార్, జమున రాయల్, అలీం, జీహెచ్ఎంసీ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యంలో సుధా దేవికి సముచిత స్థానం

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17 : ప్రముఖ కథా రచయిత్రిగా, కవయిత్రి గా వ్యాస కర్త గా తెన్నేటి సుధా దేవి కి ప్రపంచ తెలుగు సాహిత్యంలో సముచిత స్థానం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కెవి రమణ చారి అన్నారు. ఇటీవల మృతి చెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ సుధాదేవి సంస్మరణ సభను డాక్టర్ కేవి రమణ చారి కార్యాలయంలో ప్రముఖ మహిళా రచయిత్రులు వేదిక లేఖిని ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని సుధాదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సుధాదేవి తండ్రి వి ఎస్ తెన్నేటి తెలంగాణా ప్రాంతం లో మంచి సాహితీ వేత్త గా గుర్తింపు పొందారని తండ్రి వారసత్వం అందిపుచ్చుకుని భర్త వంశీ రామరాజు సహా ధర్మచరిణిగా వంశీ సంస్థల సాంస్కృతిక సేవా కార్యక్రమాలలో సహకరిస్తూ.. తన రచనా వ్యాసంగం ప్రవృత్తి కొనసాగించిన సుధా దేవి నేటి మహిళా లోకానికి స్ఫూర్తి అని పాల్గొన్నారు . లేఖిని అధ్యక్షురాలు అత్తలూరి విజయ లక్ష్మి మాట్లాడుతూ.. సుధాదేవి తెలుగు అకాడమీలో ఉప సంచాలకులు గా పని చేసిన సమయంలో పలు పాఠ్య పుస్తకాలు రూప కల్పనలో భాగస్వామి అయ్యారని తెలిపారు సుధ



పేరుకు తగ్గట్టుగా మాటలలో రచనలో సౌకుమార్యం సున్నితత్వం ఉంటుదని వివరించారు. లతా రమణ సుధా దేవితో తనకు ఉన్న ఆత్మీయత గుర్తు చేసుకున్నారు వంశీ రామరాజు మాట్లాడుతూ. తన జీవిత సహచరి సుధాదేవి లేక పోవడం తన శరీర ఆలోచనల అర్ధ భాగం లేక పోయిందని బాధ వ్యక్తం చేశారు పలువురు రచయిత్రులు సుధా దేవి రచనలు పై ఆమె వ్యక్తిత్వం పై ప్రసంగించారు.

### ప్రతిష్టాత్మక జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డు 2025తో క్రాంప్టన్‌కు గౌరవం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో విశ్వసనీయంమైన మరియు వినూత్న వినియోగదారుం ఎలక్ట్రికల్ బ్రాండ్లలో ఒకటైన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లివింటెడ్ (సీజీసీఈఎల్)కు ప్రతిష్టాత్మక జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డు (ఎన్ఈసీఏ) 2025 లభించింది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గౌరవనీయులైన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును క్రాంప్టన్ స్వీకరించింది. స్టేషనరీ స్టోరేజ్ టైప్ ఎలక్ట్రిక్ వాటర్ హీటర్ విభాగంలో ఇంధన పరిరక్షణకు చేసిన విశిష్ట కృషికి గాను ఈ గౌరవం దక్కింది. విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) ద్వారా ప్రదానం చేయబడిన ఈ అవార్డు, శక్తి వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తూ అత్యుత్తమ పనితీరును అందించే ఉపకరణాల రూపకల్పనలో క్రాంప్టన్ చూపుతున్న దృఢమైన నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. జాతీయ ఇంధన పరిరక్షణ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో క్రాంప్టన్ కీలక పాత్రను ఈ గుర్తింపు చాటిచెబుతోంది. బీఈఈ ఐదు నక్షత్రాల రేటింగ్ పొందిన స్టోరేజ్ వాటర్ హీటర్ 3015 మోడల్ 'ఆర్నో నియో' ఉత్పత్తికి గాను క్రాంప్టన్ ఈ అవార్డును అందుకుంది. ఇంధన ఆదా, సుస్థిరత, ఆధునిక సాంకేతికతల సమ్మేళనంతో రూపొందించిన ఈ ఉత్పత్తి పరిశ్రమలో క్రాంప్టన్ అగ్రగామి స్థానాన్ని మరింత బలపరిచింది. 2023లో సాధించిన మునుపటి విజయానికి కొనసాగింపుగా ఈ గుర్తింపు రావడం సంస్థ సుస్థిర నాయకత్వాన్ని మరోసారి నిరూపించింది జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులు అనేవి దేశవ్యాప్తంగా ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విశేష కృషి చేసిన పరిశ్రమలు, సంస్థలను గుర్తించే ప్రముఖ వార్షిక కార్యక్రమం. 1991 నుంచి కొనసాగుతున్న ఈ అవార్డులు, ఇంధన పరిరక్షణలో ఆదర్శ ప్రయత్నాలను ప్రోత్సహిస్తూ, పరిశ్రమలను సుస్థిర దిశగా నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ సందర్భంగా క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ప్రోమీత్ ఘోష్ మాట్లాడుతూ, రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డు అందుకోవడం గర్వకారణమని తెలిపారు.

# రెయిన్‌బో హాస్పిటల్ ... రాంగ్ పార్కింగ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పిల్లల ప్రాణాలను కాపాడే హాస్పిటల్ జిహెచ్ఎంసి నిబంధనలను కూడా కచ్చితంగా పాటించాలి. కానీ హిమాయత్ నగర్ డివిజన్ లోని తెలుగు అకాడమీ రోడ్ లో ఉన్న రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు ఫుట్ పాత్ పై అక్రమంగా పార్కింగ్ ను నిర్వహిస్తున్నారు. ఈ రోడ్డులో చెప్పుకోదగినటువంటి ఆర్సి రెడ్డి సివిల్స్ కోచింగ్ సెంటర్, తెలుగు అకాడమీ, మెడికల్ షాప్స్, ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్, ప్రైవేటు హాస్టల్స్, టిఫిన్ సెంటర్స్, ఇతర పేరుపొందిన ఎన్నో హాస్పిటల్స్ ఉన్నాయి. దీంతో నిత్యం రద్దీ ఉండే ఈ రోడ్డు ప్రాంతంలో ఫుట్ పాత్ కూడా ప్రజలకు ఎంతో ముఖ్యమైనది. కానీ రెయిన్బో హాస్పిటల్ పూర్తిగా ఫుట్పా తుపై ఉన్న చెట్ల నీడను ఆసరాగా చేసుకొని వాహనాలను పార్కింగ్ చేస్తూ జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తుంది. వీధి వ్యాపారులను ఫుట్పాతుల నుంచి కట్టడి చేసే ట్రాఫిక్ అధికారులకు, హాస్పిటల్ వారి అక్రమ పార్కింగ్ కనిపించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కనుక హాస్పిటల్ భారి నుంచి ఫుట్పాత్ ను కాపాడి పాదాచారులకు అందుబాటులోకి తేవాలని పలువురు విజ్ఞప్తి చేశారు. దీనిపై ట్రాఫిక్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాహనాలను ఫుట్పాత్ పై పెట్టకుండా హాస్పటల్ పట్ల కఠినంగా వ్యవహరించాలని విద్యార్థులు, ఆ ప్రాంతవాసులు, సామాజిక కార్యకర్తలు, పలు పార్టీల రాజకీయ నాయకులు సూచించారు.

## గచ్చిబౌలి డివిజన్‌లో బూత్ స్థాయి బలోపేతంతో బీజేపీ విజయం సాధ్యం : ఎన్నికలపై నేతల దిశానిర్దేశం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం వార్డు కార్యాలయంలో బీజేపీ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖులు, ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ నాయకులు బండ్ల అశోక్ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో గచ్చిబౌలి డివిజన్‌లో బీజేపీ విజయం సాధించాలంటే బూత్ స్థాయిలో బలమైన సమన్వయం అవసరమని వారు తెలిపారు. గత ఐదేళ్లలో డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు.ఇంటింటి ప్రచారం, ఓటర్ల నమోదు, సోషల్ మీడియా వినియోగంపై బూత్ కమిటీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్, మాజీ అధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, స్వామి గౌడ్,అనిల్ గౌడ్, రవీందర్ రెడ్డి, నరసింహారావు, నందు,నరేందర్ ముదిరాజ్, సురేందర్,సురేష్, అశోక్, శ్యామ్ యాదవ్, రాకేష్, ,సంజీవ్,శ్రీమతి వరలక్ష్మి ధీరజ్, ఇందిరా,వరలక్ష్మి,ఉదయలక్ష్మి, అసవరి, దుర్గారావ్, సామ్రాట్, తిరుపతి, అరుణ్, శ్రీను, రాజు, గోవింద్, యాదయ్య, ప్రకాష్, సామ్రాట్ గౌడ్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్,కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన పండుగలలో సంక్రాంతి ప్రత్యేకమని పేర్కొంటూ, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సీఆర్ ఫౌండేషన్‌లో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని 35 కాలనీలలో మహిళలకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. ప్రతి కాలనీలో ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు ఐదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారు.సీఆర్ ఫౌండేషన్ మహిళా సంక్షేమ కేంద్రం ఆవరణలో జరిగిన పోటీల అనంతరం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవు , సీఆర్ ఫౌండేషన్ ట్రెజరర్ వి. చెన్నకేశవ రావు మాట్లాడుతూ "పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని తెలిపారు. ఈ పోటీల ద్వారా మహిళల సృజనాత్మకత వెలికి వస్తుందని, పట్టణీకరణ నేపథ్యంలో కనుమరుగవుతున్న మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యమని అన్నారు.ముగ్గులు వేయడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు, శారీరక శ్రమ ద్వారా మహిళల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని వైద్యులు పేర్కొన్నారని తెలిపారు.విజేతల ఎంపికలో మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోస్యం భట్ల కల్పన జడ్జిగా వ్యవహరించారు. ఈ పోటీలలో 75 మంది విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వి. లలిత, వంక లక్ష్మి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీటీఏ' సంస్థ కృత్రిమ అవయవాల పంపిణీ - కొనసాగుతున్న 'టీటీఏ' సేవా డేస్ 2025




హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ 'టీటీఏ సేవా డేస్ 2025'లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా హయత్‌నగర్‌లోని పొదార్ ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో టి టి ఏ సేవా డేస్ 2025' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో శారీరక వైకల్యం ఉన్న అవసరమైన వారికి కృత్రిమ అవయవాలు, ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు హాజరై ఈ సేవా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని టీటీఏ అధ్యక్షుడు నవీన్ రెడ్డి మల్లిపెద్ది, టీటీఏ మెగా కన్వెన్షన్ కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి చింతారెడ్డి, రమేశ్ రెడ్డి దేవరం, యూత్ కమిటీ చైర్ ప్రణవి మల్లిపెద్ది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీఏ అధ్యక్షుడు నవీన్ మల్లిపెద్ది మాట్లాడుతూ టీటీఏ వ్యవస్థాపకుడు డా. పైళ్ల మల్లారెడ్డి, ఏసీ చైర్ డా. విజయపాల్ రెడ్డి, ఏసీ కో-చైర్ డా. మోహన్ రెడ్డి పటలోళ్ల, ఏసీ సభ్యులు భరత్ రెడ్డి మదాది, శ్రీని అనుగు, మాజీ అధ్యక్షుడు వంశీ రెడ్డి కంచర్కుంట్ల, సేవా డేస్ కోఆర్డినేటర్ విశ్వ కందితో పాటు కార్యక్రమానికి హాజరై పూర్తి సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారుల ముఖాల్లో కనిపించిన ఆనందం, కృతజ్ఞత భావం టీటీఏ సభ్యులు, వాలంటీర్లకు మరిన్నో సేవలు చేయాలనే తపన కలిగించిందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సేవ, కరుణ, సామాజిక అభివృద్ధి అనే టీటీఏ లక్ష్యాలను మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సేవ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని, టీటీఏలో భాగస్వాములై ఆశ, సంరక్షణ, సాధికారతను తెలంగాణ సమాజమంతటా విస్తరించేందుకు ముందుకు రావాలని టీటీఏ నాయకులు పిలుపునిచ్చారు.

# యువతకు బీఆర్ఎస్ పార్టీ పెద్దపీట వేస్తుంది : బొబ్బ నవతారెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని, వారి భవిష్యత్తుకు అండగా ఉంటుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి అన్నారు. బుధవారం కొండాపూర్ డివిజన్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ కార్తీక్‌తో పాటు ఆయన అనుచరగలం అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో గులాబీ పార్టీలో చేరడాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత బీఆర్ఎస్ పార్టీలో చేరాలని, వారి రాజకీయ భవిష్యత్తుకు పార్టీ అండగా ఉంటుందన్నారు.బీజేపీ, కాంగ్రెస్ ఢిల్లీ గులాం గిరీ చేస్తాయని, తెలంగాణ ప్రజలు కేసీఆర్, గులాబీ పార్టీని కోరుకుంటున్నారన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి, సంగారెడ్డి, చారి, రాము, అన్వర్, శివ, నాగరాజు, బాలాజీ, సాయిబాబు, శ్రీను, చిన్న, పవన్, అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో సరిహద్దులు చూడకుండా జీరో డిలే విధానంను పక్కాగా అమలు చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** బుధవారం బంజారాహిల్స్ రోడ్డు నెం.12లోగల తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వేదికగా మూడు పోలీస్ కమీషనరేట్ల కీలక సమన్వయ సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో సైబరాబాద్ సి.పి. అవినాష్ మహంతి, రాచకొండ సి.పి. సుధీర్‌బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగారు ప్రధానంగా నగర భద్రత,ట్రాఫిక్ సమస్యలు,నేరస్థుల కదలికలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో నేరస్తులు ఒక కమీషరేట్ పరిధిలో నేరం చేసి, మరో కమీషనరేట్ పరిధిలోకి వెళ్ళుతున్నారని ఉన్నతాధికారుల దృష్టికి క్షేత్రస్థాయి అధికారులు తీసుకువచ్చారన్నారు. పరిధుల పేరుతో పోలీసులు కాలయాపన చేయడంవల్ల నేరస్తులు తప్పించుకునే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో కిందిస్థాయి సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూడాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తెలిపారు. నేరం ఏక్కడ జరిగినా,ఏ కమీషనరేట్ పరిధి అన్నది చూడకుండా సమీపంలోని పోలీసులు వెంటనే స్పందించేందుకు నడుంబిగించాలన్నారు. రౌడీషీటర్లు,నేరస్తులు తరచుగా తమ నివాసాలను మారుస్తున్నారని,వారి కదికలను ఏప్పటికప్పుడు పర్యవేక్షించేలా పక్కా సమాచార మార్పిడి ప్రణాళికలను రూపొందించుకోవాలని ఆయన సూచించారు. నేరాలతోపాటు నగరంలో ట్రాఫిక్ నిర్వహణపైనా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు కమీషనరేట్ల పరిధిలో నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. నగరంలోకి వచ్చే భారీ వాహనాల "నో ఏంట్రీ" సమయాలను ఒకేలా అమలు చేయాలని,పీక్ ఆవర్స్‌లో ఈ వాహనాలు రోడ్లపైకి రాకుండా,నగరం వెలుపలే నిలివేయించాలన్నారు. వారంతాల్లో మందుబాబులు ఒక ప్రాంతంనుంచి మరో ప్రాంతానికి తప్పించుకోకుండా, మూడు కమీషనరేట్ల పరిధిలో ఏక కాలంలో ఉమ్మడి తనిఖీలను చేపట్టేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాదారుల పెండింగ్ చలాన్లల వసూరుకోసం మూడు కమీషరేట్ల పరిధిలో ఏకకాలంలో స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించేలా తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. సరిహద్దు జంక్షన్లవద్ద సిగ్నల్ టైమింగ్స్ విష్యంలో రెండు కమీషనరేట్ల ట్రాఫిక్ పోలీసులు రియల్ టైమ్‌గా సమన్వయంతో పనిచేయాలని, దీనివల్ల వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతాయన్నారు. నగరంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులవల్ల ట్రాఫిక్ సమస్యలు జఠిలమతుతున్నాయని, ఈసమస్యకు శాశ్వత పరిష్కారం చూపేదిశగా సమన్వయంతో అడుగులు వేయాలన్నారు. నేరస్తులకు సరిహద్దులు ఉండనప్పుడు,పోలీసులకు కూడా ఉండకూడదని, బాధితులకు తక్షణ న్యాయం అందించే జీరో డిలే విధానమే మనకు ముఖ్యమని,మూడు కమీషనరేట్లు వేరైనా మన లక్ష్యం "సేఫ్ హైదరాబాద్" ఒక్కటేనని ఆయన చెప్పారు. సాంకేతికతను వినియోగించుకుంటూ మూడు కమీషరేట్ల పోలీసులు "సింగిల్ ఫోర్స్"లా పనిచేస్తేనే నేరాలను పూర్తిగా అరికట్టవచ్చని,శాంతిభద్రతలకు విఘాతం కలిగిచే వారు ఏక్కడ దాక్కున్నా వదిలే ప్రసక్తేలేదని నగర పోలీస్ కమీషనర్ హెచ్చరించారు. సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి ప్రసంగిస్తూ హైదరాబాద్ మహా నగరం శరవేగంగా విస్తరిస్తోందని, ముఖ్యంగా ఐ.టి. కారిడార్,ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ,నేరాల కట్టడికి మూడు కమీషనరేట్ల సమన్వయం ఎంతో అత్యవసరమని,ఆధునాతన సాంకేతికతను ,సి.సి.టి.వి. నెట్ వర్క్‌ను అనుసంధానించడంద్వారా నేరస్తుల కదలికలను రియల్ టైమ్‌లో పసిగట్టవచ్చన్నారు. రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో నేరాల నియంత్రణకు జాయింట్ టీమ్స్‌ని ఏర్పాటుచేసి,మూడు కమీషనరేట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచడంలోను,గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలోను సమాచార మార్పిడి కీలకమన్నారు. ఈ సమావేశంలో అదనపు సి.పి. ఎం. శ్రీనివాసులు,జాయింట్ సి.పి.లు తఫ్సీర్ ఇక్బాల్,జోయల్ డేవీస్,గజరావు భూపాల్‌తోపాటు మూడు కమీషనరేట్లకు చెందిన డి.సి.పి.లు పాల్గొన్నారు.




# 100 మంది నిరుపేద విద్యార్థినుల చదువుకు 'ఓయాసిస్ ఫెర్టిలిటీ' భరోసా

## ప్రాజెక్ట్ 'నన్హీ కలీ'తో భాగస్వామ్యం - 'హ్యాపీ న్యూ ఫ్యామిలీ' ప్రచారంలో భాగంగా సామాజిక బాధ్యత

జూబ్లీహిల్స్ మేజర్ న్యూస్: దేశంలో అగ్రగామి ఫెర్టిలిటీ కేర్ సంస్థ అయిన ఓయాసిస్ ఫెర్టిలిటీ, సామాజిక బాధ్యతలో భాగంగా ఒక గొప్ప ముందడుగు వేసింది. కే.సీ. మహీంద్రా ఎడ్యుకేషన్ ట్రస్ట్, నాందీ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ప్రాజెక్ట్ నన్హీ కలీ' తో చేతులు కలిపి, 100 మంది పేద బాలికల విద్యకు పూర్తి మద్దతు ప్రకటించింది. హ్యాపీ న్యూ ఫ్యామిలీ – కొత్త ఆరంభం– ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రారంభించిన 'హ్యాపీ న్యూ ఫ్యామిలీ' ప్రచారంలో భాగంగా ఈ ప్రకటన వెలువడింది. 2026లో తల్లిదండ్రులు కావాలనుకునే దంపతులను ప్రోత్సహించడమే కాకుండా, సమాజంలోని వెనుకబడిన వర్గాల బాలికలకు విద్య ద్వారా మంచి భవిష్యత్తును అందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థినులకు లభించే ప్రయోజనాలు: ఈ భాగస్వామ్యం ద్వారా ఎంపికైన 100 మంది బాలికలకు కింది సదుపాయాలను ఓయాసిస్ ఫెర్టిలిటీ కల్పిస్తుంది: పూర్తి విద్యా ఖర్చులు: ఒక విద్యా సంవత్సరానికి అయ్యే మొత్తం ఖర్చు. నన్హీ కలీ కిట్: స్కూల్ బ్యాగ్, బూట్లు, స్టేషనరీ, టీ–షర్టులు మరియు శానిటరీ ప్యాడ్‌లు. నైపుణ్యాభివృద్ధి: డిజిటల్ లెర్నింగ్, ఆర్థిక పరిజ్ఞానం, జీవన నైపుణ్యాలు మరియు క్రీడా నాయకత్వ శిక్షణ. ప్రముఖుల సందేశం: డా. దుర్గా జి రావు (కో ఫౌండర్ %డ% మెడికల్ డైరెక్టర్, ఓయాసిస్ ఫెర్టిలిటీ): "సైన్స్ జీవితాలను మారుస్తుందని మేం నమ్ముతాం. అలాగే సరైన అవకాశాలు కూడా జీవితాలను మారుస్తాయి. విద్య అనేది సాధికారతకు గొప్ప మార్గం. అర్హులైన బాలికలకు చదువు చెప్పించి వారిలో ఆత్మవిశ్వాసం నింపడం మాకు గర్వకారణం." పుష్కరాజ్ షెనాయ్ (సీఈఓ, ఓయాసిస్ ఫెర్టిలిటీ): "గతంలో ఐవీఎఫ్ పిల్లలకు స్కాలర్‌షిప్స్ ఇచ్చాం. ఇప్పుడు 'హ్యాపీ న్యూ ఫ్యామిలీ' ద్వారా మా సామాజిక బాధ్యతను మరింత విస్తృతం చేస్తున్నాం. బాలికల విద్యపై చేసే ఖర్చు సమాజంపై దీర్ఘకాలిక సానుకూల ప్రభావం చూపుతుంది." స్వాతి శ్రీవాస్తవ్ (వైస్ ప్రెసిడెంట్, ప్రాజెక్ట్ నన్హీ కలీ): "నిరుపేద బాలికల చదువుకు ఓయాసిస్ ఫెర్టిలిటీ అందిస్తున్న మద్దతు అభినందనీయం. ఇటువంటి భాగస్వామ్యాలు ప్రతి బాలిక తన సామర్థ్యాన్ని గుర్తించి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవడానికి తోడ్పడతాయి."

## ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగింపు..

### తీవ్రంగా ఖండించిన డాక్టర్ కోట నీలిమ

**మొదటిపేజీ తరువాయి...**

ఇది గ్రామీణ పేదల సంక్షేమాన్ని దెబ్బతీసే తిరోగమన చర్య అని అభివర్ణించారు. ముఖ్యంగా పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ఇది కేవలం పేరు మార్పు కాదని.. గాంధీజీ స్ఫూర్తితో వచ్చిన ఈ పథకం తాత్విక పునాదులపై చేసిన దాడి అని ఆరోపించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, సమాజంలోని చివరి వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆయన ఆశయాలకు ఈ చట్టం ప్రతీక అని గుర్తుచేశారు. ఇప్పటివరకు ఉపాధి హామీ పథకంలో అసంఘటిత కార్మికుల వేతనాల భారాన్ని దాదాపుగా కేంద్రమే భరిస్తుండగా, కొత్త విధానంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాలని ప్రతిపాదించారు. దీనివల్ల పేద రాష్ట్రాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని, వేతనాల చెల్లింపులో జాప్యం జరిగి పథకం నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. కేంద్రం తీసుకుంటున్న ఈ విధానం గ్రామీణ పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు.


కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని , గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు జీవనోపాధి భద్రత కల్పించే ఈ కీలకమైన పథకాన్ని కొనసాగించాలని ఆమె డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభం వంటిదని, దీనిని బలహీనపరచడం దేశాభివృద్ధికి ఏ మాత్రం మంచిది కాదని ఆమె సూచించారు.

# గ్రామీణ పేదల హక్కులను కాలరాసే బిల్లును వ్యతిరేకిస్తున్నాం




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజు గారు అండ్ అజీవిక మిషన్ పేరుతో కొత్త బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. గ్రామీణ పేదల హక్కులను కాలరాసే ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లుగా బుధవారం పలువురు ప్రజా సంఘాల నేతలు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ ప్రమాదకరమైన బిల్లును వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కూలీల పని హక్కులను కాపాడాలని ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టిపిజేఏసీ నేత రవి కన్నెగంటి, సోషల్ ఆడిట్ సొసైటీ తెలంగాణ మాజీ డైరెక్టర్ సౌమ్య కిదాంబి, దళిత బహుజన ఫ్రంట్ నేత పి శంకర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నేత వెంకటేశ్వర్లు, పి ఎం సి నేత శివలింగం, క్లైమేట్ ఫ్రంట్ హైదరాబాద్ రుచిత ఆశా కమల్, రైతు స్వరాజ్య వేదిక నేత శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం విధానంపై తమ నిరసనను పోస్టర్ రూపంలో వ్యక్తం చేశారు.

# 22న 'శ్రీవెంకటేశ్వర స్తోత్రమంజరి' ఆవిష్కరణ!





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీమాన స ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత, శ్రీగణపతి సచ్చిదానంద ప్రశస్తి –గ్రహీత డా.వేదాన్తం ఆంజనేయ కుమారస్వామి రచించిన 'శ్రీవెంకటేశ్వర స్తోత్రమంజరి' తెలుగు భావానువాద గ్రంథావిష్కరణ మహోత్సవం నిర్వహిస్తున్నారు.స్తోత్ర సంకలన కర్త బండారుపల్లి రామచంద్రరావు .వీటితో పాటు 'రఘుశ్రీ హైకూలు' –గ్రంథావిష్కరణ జరుగనుంది.ఈనెల 22న సోమవారం ఉదయం 10గం.లకు కేవీరమణాచారి కార్యాలయం(నఫీజ్‌మంజిల్,మాసబ్‌ట్యాంక్)వద్ద నిర్వహిస్తున్నారు. డా.కేవీరమణాచారి(రిటైర్డ్ ఐఏఎస్), డా.లలితవాణి(ఆధ్యాత్మికవేత్త, విద్యావేత్త), జగన్మోహనరావు(ఆధ్యాత్మికవేత్త, టీటీడి–లిబర్టీ)–అతిథులుగా హాజరుకానున్నారు. మానస ఆర్ట్ థియేటర్స్ కన్వీనర్ కోకాభవాని,వ్యవస్థాపక కార్యదర్శి రఘుశ్రీ ఉమ్మడిసింగ్‌రాఘవరావు(తెలుగు విశ్వవిద్యాలయం కీర్తిపురస్కార గ్రహీత)ఈమేరకు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**

O.S. No. 5228 OF 2025

Between:
Lakshmi Biradar & Another ... Plaintiffs

AND

1. To The Tahsildar Bahadurpura Mandal , Hyderabad.
2. All Concerned ... Defendants

To,
ALL CONCERNED ...Def. No.2

IT IS INFORM TO THE GENERAL PUBLIC that the above named Plaintiffs have filed a suit for Declaration to declare the plaintiffs as the legal heirs of LATE. BIRADAR SURESH S/o BIRADAR DHULAPPA VAJENATH, and the same is stand posted on 22-01-2026 if anybody having any objection in the above suit to appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

//By order of the Hon'ble Court/ /

**MOHAMMED JAHED ALI**
Advocate
0/o H.No.19-5-479/3/C/1 Attapur Road, Kishan Bagh, Bahadpura, Hyderabad-64 Cell No.8555993161

# విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకై ప్రత్యేక కృషి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ఇష్టంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని అన్నారు. బుధవారం మహేంద్రహిల్స్‌లోని ప్రభుత్వ బి.సి. వసతి గృహంలో పదవ తరగతి విద్యార్థుల ప్రేరణ,శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునేందుకు స్పష్టమైన టైమ్‌టెబుల్‌ను రూపొందించుకుని,దానికి అనుగుణంగా క్రమశిక్షణతో అధ్యాయనం చేయాలని ఆయన సూచించారు. మాజీ రాష్ట్రపతి డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా గొప్ప కలలు కనాలి,వాటిని సాధించేందుకు నిరంతరం శ్రమతో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రొత్సహించారు. జె.డి. ఇందిరా ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థిలో అపారమైన శక్తి దాగి ఉందని, దాన్ని వెలికి తీయడానికి ఇదొక గొప్ప అవకాశం అని ఆయన చెప్పారు. అందరూ కష్టపడి ప్రణాళికబద్ధంగా చదివి 600 మార్కులు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. బి.సి. సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. ఆశన్న మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఏప్పుడూ మనసులో ఉంచుకుని,టైమ్‌టెబుల్ ప్రకారం చదవాలని, లక్ష్యాన్ని 24 గంటలు మన ముందే ఉంచుకుని,789 ఫార్ములాను గుర్తుంచుకుని క్రమశిక్షణతో చదివితే విజయాన్ని సునాయాసంగా సాధించవచ్చన్నారు. అందరూ కనీసం 500కుపైగా మార్కులు సాధించి,హైదరాబాద్ జిల్లా ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేయాలన్నారు. అనంతరం సంబంధిత అధికారులతోకల్సి జిల్లా అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా విద్యార్థులకు స్టడీ మెటిరీయల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.బి.సి.డి.ఓ.లు కృష్ణమాచారి,మనవిత, శ్రీనాథ్, రమేష్, హెచ్.డబ్ల్యు.ఓ.లు సునీల్, స్వాతి, నర్మదా, షబానా,మౌనిక, ఏలిజబెత్,తిరుపతి, ఎం.జె.పి. సబ్జెక్టు ఏక్సఫర్ట్ టీచర్స్ ఆర్. స్వాతి, వసుంధర,గంగాదేవి, వి. హరికుమార్, ఎస్.సృజనతోపాటు బి.సి. వసతి గృహ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిలిమిటేషన్‌లో కొత్త డివిజన్‌ల పేర్లను మార్చాలని బీజేపీ నాయకుల వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని 187 డివిజన్ వినాయక్ నగర్ పేరుని కాకతీయనగర్ గా మార్చాలని, అలాగే 185 సఫిల్ గూడ ని వినాయక్ నగర్ డివిజన్ గా పేర్లు మార్చాలి అని వినాయక్ నగర్ డివిజన్ బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం వారు, మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో డెలిమిటేషన్ పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు ఓం ప్రకాష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమా ర్, జిల్లా కమిటీ అధ్యక్షుడు మంగేష్, మల్కా జిగిరి అధ్యక్షుడు జై శ్రీరామ్ కిరణ్, సుమలత, జగదీష్ చారీ, జగధీష్ గౌడ్, సాయిసురేష్, శృకేష్, సోమనాథ్ చారీ, వెంకటేష్, గోపాల్, మల్లేష్ పాల్గొన్నారు.

# జి.హెచ్.ఎం.సి.పరిధిలో అరె కటిక కులానికి–బి.సి.లకు తగిన న్యాయం చేయాలంటూ బల్దియా కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జియాగూడ,కాచిగూడ,గోషామహల్ ప్రాంతాల్లో అత్యధిక జనాభా ఉన్న అరె కటికలకు,బి.సి. జనాబా అధికంగానున్న డివిజన్లలో బి.సి.లకు కార్పొరేటర్ స్థానాలను కేటాయించాలని అరె కటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్బికార్ భూపల్లి అశోక్ దాదా, రాష్ట్ర కోశాధికారి కె.డి. దినేష్ దాదా, జమాల్‌పూర్ నందు దాదా, రాజేష్ దాదాలు బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో బల్దియా కమీషనర్ కర్ణన్‌నుకల్సి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జియాగూడ ప్రాంతంలో అరె కటికల జనాభా 20వేలకుపైగా ఉందని, ఈ ప్రాంతంలో జనాభా దామాషా ప్రకారం కేటాయించాలని,కాచిగూడ,చెప్పల్ బజార్,అంబర్‌పేట్,గౌలిపురా,లాల్ దర్వాజా,బాలగంజ్,ఇసామియాబాజర్, గోషామహల్,ముషీరాబాద్, బడంపేట్,బాలాపూర్ ప్రాంతాల్లోగల డివిజన్లలో జనాభా ప్రాతిపదికన సమగ్ర విచారణ జరిపించి, అత్యధిక జనాభా ఉన్న ప్రాంతాల్లో మా బి.సి.లకు కార్పొరేటర్ స్థానాలను కేటాయించాలని,అరె కటికలకు,బి.సి.లకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు.

# శ్రీ సత్యసాయి సేవాసంస్థలు ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి రథోత్సవ యాత్ర




సీతాఫలమండి, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి సేవ సంస్థలు సీతాఫలమండి వారి ఆధ్వర్యంలో 18 గురువారం రోజున శ్రీ సత్యసాయి శతవర్ణోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి ప్రేమవాహిని శ్రీ సత్యసాయి రథోత్సవ యాత్ర శ్రీనివాస్ నగర్ శ్రీ సాయి విజ్ఞాన్ భారతి నుండి నామాలగుండు ఆంజనేయ స్వామి ఆలయం, శ్రీ కల్యాణ వెంకటేశ్వర ఆలయం, ఎమ్మెల్యే కార్యాలయం మీదుగా సీతాఫలమండి శ్రీసాయి విద్యాలయం నుండి రానున్న సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ సంస్థలు వారు భక్తులకు రథ యాత్రలో పాల్గొనాలని కోరుతున్నారు.

# బ్రోచర్ లాంచ్





ముషీరాబాద్, మేజర్ న్యూస్ ఃహార్మనీ వుడ్స్ గ్రాండ్ బ్రోచర్ లాంచ్ కార్యక్రమం జరిగింది.బీఎంఆర్ సరత్తా కన్వెన్షన్‌లో జరిగింది.

బుయ్యని మనోహర్‌రెడ్డి (తాండూరు ఎమ్మెల్యే) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంవీ ఎన్‌కాశ్యప్ మోటివేషనల్ స్పీకర్ మార్కెటింగ్ టెక్నిక్స్ వివరించారు.టీం హెచ్ లింగయ్య,వనజ సంఘి హాజరయ్యారు.

## సమాజసేవకు రాణి నిర్మలా ఫౌండేషన్ 'నిర్మలారాణి!!'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః దాసరిపల్ల నిర్మలారాణి నిర్మలా ఫౌండేషన్ వ్యవస్థాపకులు.సిద్ధిపేటకు చెందిన వీరు సమాజసేవలో విశేష కృషి చేస్తున్నారు. బ్యూటీషియన్ కోర్సు, కంప్యూటర్ కోర్సులు, కుట్టుమిషన్ శిక్షణ తదితర సేవారంగాల్లో గ్రామగ్రామాన నిర్మలా ఫౌండేషన్ ద్వారా కృషి చేస్తున్నారు. తన తండ్రి అంధులకు, మూగలకు, చెవిటివారికి చేసిన విద్యా, సేవ తో పాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం స్ఫూర్తిని ఇస్తే తన భర్త జోజి(ఎయిర్ ఫోర్స్)అందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చారని నిర్మలారాణి తెలిపారు. కడపలో పుట్టిన వీరు హైదరాబాద్‌లో చదువుకుని వివాహానంతరం సిద్ధిపేటకు చేరారు. బాల్యం నుండి కళలు, క్రీడల పట్ల ఆసక్తి,ప్రతిభ చూపిన నిర్మలారాణి తన జీవితంలో వివాహానంతరం దాన్ని కొనసాగించారు.మహిళాసేవకు గత 15యేళ్లుఘా కృషిచేస్తున్నారు.హైదరాబాద్‌లో పలు కళాసేవా సంస్థలు నిర్మలారాణి సమాజసేవను గుర్తించి అవార్డులను, సత్కారాలను అందించాయి. మాజీ గవర్నర్ బండారుదత్తాత్రేయ, తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి , మల్లెపూల వెంకటరమణ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. పీఎఫ్ఐకు పనిచేస్తున్నారు. లయన్స్ క్లబ్‌లో పదేళ్ళుగా కృషిచేస్తున్నారు. బ్లడ్ డొనేషన్, మెడికల్ క్యాంపు, న్యూట్రిషన్ ఫుడ్ అందించే సేవలను అందిస్తున్నారు .గ్లోబల్ పీస్ అవార్డును ఇటీవల త్యాగరాయగానసభలో అందుకోవడం పట్ల ఆమె ఎంతో ఆనందం వ్యక్తం చేసారు.ఈ స్ఫూర్తిని ఇంకా ముందుకు కొనసాగిస్తానని నిర్మలా ఫౌండేషన్ అధినేత నిర్మాలారాణి పేర్కొన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంధసంస్థలు తనకు అండగా నిలిస్తే మరింత సేవ చేసేందుకు నిరంతరం కృషిచేస్తామన్నారు నిర్మలారాణి.

# పెండింగ్ పనులు పూర్తిచేయండి

## ఎమ్మెల్యేను కలిసిన శంకర్‌లాల్ నగర్ బస్తీ సభ్యులు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ, శంకర్‌లాల్ నగర్‌లోని పెండింగ్ పనులను (పార్కు, సీసీ రోడ్డు) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జూబ్లిహిల్స్‌హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను శంకర్‌లాల్ నగర్ బస్తీ కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనికి స్పందించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ త్వరలోనే పనులు ప్రారంభిస్తానమని తెలిపారు. కలిసిన వారిలో రాష్ట్ర ఎస్‌టిసెల్ కో–ఆర్డినేటర్ రమేష్ నాయక్, రాజ్ కుమార్ గౌడ్, రాము, వార్డు మెంబర్ సాయి రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయకుడు తాడేపల్లి సాయిప్రసాద్‌కు సత్కారం!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ప్రముఖ గాయకుడు తాడేపల్లి సాయిప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. శారదా సురాగాలు(సీజన్2)ఆధ్వర్యంలో కమ్మని కలలకు ఆహ్వానం!–శీర్షికన ఈ వేడుక జరిగింది. డా.బి.రాము(మెడికల్ సర్వీసెస్),ప్రొ.జి.నరసింహారావునేత(జీజీహెచ్ నల్గొండ), ప్రవీణ్, పారిజాత(ప్రాగ్నిక ఫౌండేషన్),త్రినాథ్ పాల(త్రివిహారి ఈవెంట్స్) రవీంద్రనాథ్ ఆచార్యా, ఆరంభ్ అరణ్య,సురేశ్, దేవాన్షి, లాస్య, అమరనాథ్,యాంకర్ హరితలు పాల్గొన్నారు.

# ఆస్తుల రక్షణ కోసమే.. పేదలపై ప్రతాపం !

**▶▶ ఆల్విన్ కాలనీలో అలైన్‌మెంట్ మార్పు వెనుక 'పెద్ద'ల హస్తం ? ▶▶ తులసి వనం నుంచి వెళ్లాల్సిన రోడ్డును పేదల ఇళ్లపైకి మళ్లించిన వైనం ▶▶ నోటీసులు లేవు.. సమయం ఇవ్వరు.. ప్రశ్నిస్తే దౌర్జన్యమే ▶▶ సంపన్నులతో కుమ్మక్కై.. సామాన్యుల పొట్టకొడుతున్నారని ఆరోపణలు ▶▶ ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ తీరుపై బాధితుల కన్నెర్ర**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి ముసుగులో పేదల ఇళ్లను కూల్చడమేనా మీ ప్రజాపాలన ? సంపన్నుల భూములు కాపాడటం కోసం.. రోజు కూలీ చేసుకునే వారి గూడు చెదరగొడతారా ?.. ఇదీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్‌లో రోడ్డు విస్తరణ బాధితుల ఆవేదన.

ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా, కనీసం సామాన్లు ఖాళీ చేసుకునే సమయం కూడా ఇవ్వకుండా మంగళవారం జీహెచ్‌ఎంసీ అధికారులు ఇళ్లు, దుకాణాలను నేలమట్టం చేయడం స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్వయంగా దగ్గరుండి మరీ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ కూల్చివేతలు జరిపించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**తులసి వనం వదిలేసి.. పేదల ఇళ్ల మీదుగా..**

వాస్తవానికి ఈ రోడ్డు వెడల్పు పనులు తులసి వనం మీదుగా జరగాల్సి ఉందని స్థానికులు చెబుతున్నారు. కానీ, అక్కడ ఎమ్మెల్యే అనుచరులు, పలువురు సంపన్నుల భూములు, ఆస్తులు ఉండటంతో ప్లాన్‌ను రాత్రికి రాత్రే మార్చేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కేవలం కొద్దిమంది రియల్టర్లు, ధనికుల ప్రయోజనాల కోసం, పేదలు నివసించే ప్రాంతం గుండా రోడ్డును మళ్లించారని, ఇది ముమ్మాటికీ ఆస్తుల రక్షణ కోసం ఆడుతున్న నాటకమేనని బాధితులు మండిపడుతున్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం సామాన్యులను బలిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**తెలంగాణ ప్రజలంటేనే చులకన..**

ఎమ్మెల్యే గాంధీ తీరుపై స్థానికులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు తెలంగాణ ప్రజలంటేనే గిట్టదని, ఒక నిర్దిష్ట సామాజిక వర్గానికి చెందిన నాయకుడిలానే వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానిక బడుగు బలహీన వర్గాల ప్రజలంటే ఎమ్మెల్యేకు, కార్పొరేటర్‌కు కనీస సానుభూతి లేదని, పేదల పట్ల ఇంత అలుసు ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. రేపు ఎన్నికలు వస్తే ఏ ముఖం పెట్టుకుని మా వద్దకు ఓట్లు అడగడానికి వస్తారు ? అని మహిళలు నిలదీశారు.

**అధికారం అండతో దౌర్జన్యం..**

ప్రజా ప్రతినిధులుగా ఉండి బాధితులకు అండగా నిలవాల్సిన వారే.. అధికారులను ఉసిగొల్పి ఇళ్లు కూల్చివేయించడం దారుణమని విమర్శకులు అంటున్నారు. కనీసం మానవతా దృక్పథంతో వ్యవహరించలేదని, సీఎం రేవంత్ రెడ్డితోనో, కమిషనర్‌తోనో మాట్లాడి బాధితులకు నష్టపరిహారం ఇప్పించే ప్రయత్నం కూడా చేయలేదని ఆరోపిస్తున్నారు. సొంత పార్టీ (కాంగ్రెస్) కార్యకర్తల ఇళ్లను సైతం వదలకుండా కూల్చివేయడం గమనార్హం. అభివృద్ధి పేరుతో సామాన్యుల బతుకులను రోడ్డున పడేస్తున్న ఈ వైఖరిపై ఆల్విన్ కాలనీ వాసులు భగ్గుమంటున్నారు. ఆ ప్రాంతంలో ఎమ్మెల్యే, ఆయన బినామీలకు సంబంధించిన భూములు ఉన్నందునే రోడ్డు మ్యాప్ మార్చారు.నోటీసులు ఇవ్వకుండానే జేసీబీలతో విరుచుకుపడ్డారు. పేదల పక్షాన నిలబడకుండా, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కయ్యారు అని ఆరోపించారు.

# పీబీ సూర్య నగర్ కాలనీలో రూ 24 లక్షలతో డ్రైనేజీ పనులు పూర్తి

కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఏమౌలాలి డివిజన్ పరిధిలోని పీబీ సూర్యనగర్ కాలనీ లో హెచ్ఎండబ్ల్యూఎస్ ద్వారా 24 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డ్రైనేజీ పనులు పూర్తి చేయించినందుకు ఆ కాలనీ వాసులందరూ కలిసి బుధవారం మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ను శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలి పారు. అదే విధంగా తమ కాలనీలో త్వరలో నే సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా చేప ట్టాలని కాలనీ వాసులు కార్పొరేటర్ ను కోరగా, ఆమె సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు, కాలనీ పెద్దలు అనిపెద్ది సాయిబాబు, కాలనీవాసులు మోహన్ రావు, రామకృష్ణ, రాజేశ్వరి, లత తదితరులు పాల్గొన్నారు.



# చంపాపేట్ డివిజన్లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు

## కే.కే. ఎన్‌క్లేవ్ కాలనీలో 42 లక్షల వ్యయంతో చేపట్టే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధిలోని పద్మనగర్ కాలనీ, కే.కే. ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, శానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంపాపేట్ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపడుతున్నామని తెలిపారు. ఆయా పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏ.ఈ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ శివ, వాటర్ వర్క్స్ మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీ హరి, పద్మనగర్ కాలనీ ప్రెసిడెంట్ కుంభం జయవర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి.సుధాకర్ రెడ్డి, ఎ. రామకృష్ణ, రావు, జై.శ్రీనివాస్ హరిరావు, బి.వెంకట్, వంశీ, వాసు, వి. వి. రెడ్డి, కే.కే ఎనక్లేవ్ ప్రెసిడెంట్ ఎస్.జంగారెడ్డి, సెక్రెటరీ రాజి రెడ్డి, శ్రీనివాస్ గుప్త, శ్రీనివాస్ రెడ్డి, బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక దృఢత్వం

**అయ్యప్ప స్వాములకు సన్మాన కార్యక్రమంలో సామాజిక వేత్త గద్దె విజయ్‌నేత**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సాహెబ్‌నగర్ లోని హనుమాన్ మందిరంలోపృధ్వీ గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకొని అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పోరేటర్, సామాజిక వేత్త గద్దె విజయ్‌నేత శబరి మల యాత్రకు బయలుదేరుతున్న స్వాములకు దేవదాస్ స్వామికి, అరుణ్‌స్వామి ఇతర స్వాములకు శాలువా, పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక ధృఢత్వం కలుగుతుందని, 41 రోజుల పాటు నిష్టతో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసి అయ్యప్ప స్వామి దర్శనం కోసం బయలుదేరుతున్న స్వాములను సన్మానించుకోవడం ఆ భగవంతుని సేవ చేసినట్లుగా ఉందన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని దైవ సన్నిదిలో గడపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్బంగా విజయ్‌నేత అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి స్వామి, శ్రీనివాస్‌స్వామి, వేణుస్వామి, అరుణ్ స్వామి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



రవీందర్ నగర్‌లో పరిమితులను మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికులు ఫిర్యాదులు చేస్తున్నారు. వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులు పరిమితులు నిర్మిస్తున్న ఈ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకురావాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. సీతాఫలమండి, మేజర్ న్యూస్:

# వృద్ధులకు అల్పాహారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు బుధవారం వృద్ధాశ్రమంలో వృద్దులకు అల్పాహారం అందజేశారు. ఎల్బీనగర్‌లో వృద్ధాశ్రమంలో సుమారు 60 మంది వృద్దులకు అల్పాహారం అందజేసిన సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్‌లు మాట్లాడుతూ నిత్య సేవా కార్యకుమంలో భాగంగానే తాము వృద్దులకు అల్పాహారం అందజేశామన్నారు. వృద్దులు, అనాథలకు సేవలు అందించడంలో మానసిక సంతృప్తి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సేవా సమితి కార్యవర్గ సభ్యులు సిద్దార్ధ్ పొల్కం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం ప్రకటించకుండానే కూల్చివేతలు చేయడాన్ని ఖండిస్తున్నాం : బిజెపి నాయకులు కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఉషా ముల్లపూడి కమాన్ నుండి గాజులరామారం వెళ్లే ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ సందర్భంగా ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండ రహదారి పైన ప్రజలకు నష్టపరిహారం ప్రకటించకుండానే ఇండ్లు షాపులను స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు దౌర్జన్యంగా కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి కూల్చివేతలను అడ్డుకొని నిలదీశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ కనీసం సామాను తీసుకునే వెసులుబాటు కల్పించకుండా దుర్మార్గంగా కులగొట్టడం చాలా బాధాకరం అన్నారు. పెద్దోడికి ఒక న్యాయం పేదోడికి ఒక న్యాయం అనే విధంగా తులసి వనం దగ్గర కూలగొట్టకుండా వారికి సర్దుకునే అవకాశం ఇచ్చి పేదోడి దగ్గర మాత్రం ప్రజా ప్రతినిధులు దగ్గరుండి కులగొట్టడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రజాప్రతినిధులు తెలపాలన్నారు. నిజాంపేట్ వరకు ఉన్న హై టెన్షన్ లైన్ విస్తరణ చేయకుండా కేవలం ఈ రోడ్డు మాత్రమే విస్తరణ చేయడం వెనుక ఎవరి ఆస్తులను కాపాడడం కోసం , ఆస్తుల ధరలు పెంచుకోవడం కోసం చేస్తున్నారని మండిపడ్డారు.. వెంటనే ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని కూల్చి వేసిన వాటికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని లేని పక్షంలో బాధితులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, కేశవరావు, నాయకులు సురేష్, రాజు, అంజన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# 'ఇళ్ళు కట్టుకునేందుకు క్లియరెన్సు ఇవ్వండి!'

### పెద చెరువు పట్టాభూముల ప్లాట్ల ముంపు బాధితుల ధర్నా!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : పెద చెరువు పట్టాభూముల ప్లాట్ల ముంపు బాధితులు ఇందిరాపార్కు వద్ద ఆందోళన నిర్వహించారు. ధర్నాలో పెద్ద సంఖ్యలో వివిధ ప్లాట్ల యమమానులు పాల్గొన్నారు. 20మందికి పైగా వెంచర్స్ నుండి సుమారు 2-3 వేల మంది ప్లాట్ల ఓనర్లు గత రెండు దశాబ్దాలుగా కొన్న ఇళ్ళపట్టాలకు ప్రభుత్వం అనుమతించకపోవడంతో ఇళ్ళు కట్టుకోలేక బాధపడుతున్నారు. ఆర్థికంగా, మానసికంగా బాధపడుతున్న మధ్యతరగతి,పేద ప్లాట్ల ఓనర్లు తమ జీవితం భద్ర తప్పై వారు కన్నీరు మున్నీరు అవుతున్నారు. తమకు ప్రభుత్వం క్లియరన్స్ ఇచ్చి ఇళ్ళుకట్టుకురేలా అవకావం ఇవ్వాలని కోరుతున్నారు.సీం దీనిపై చొరవ తీసుకోవాలని బాధితులు కోరారు పెద్ద చెరువు ముంపు విస్తీర్ణము ఉన్న దస్తావేజులు ప్రకారం సవరించి,నియంత్రించి, డ్రైనేజీ నీటిప్రవాహాన్ని అరికట్టాలని, తమ ప్లాట్లలోకి నీళ్ళు రాకుండా చూడాలని కోరుతున్నారు. పెద్ద చెరువు నీటి ముంపు నుండితమ ప్లాట్లు బయటపడేలా చూడాలని సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని ప్లాట్లుకొన్న వారు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.ధర్నాలో 100 మందికి పైటా ప్లాట్ల ఓనర్లు పాల్గొన్నారు. స్వర్ణ శ్రీ, సాంబయ్య, సత్యనారాయణ, క్రిష్ణంరాజు, నర్సింగ్‌రావు తదితరులు ధర్నాను సమన్వయం చేసారు.నాలాలను శుభ్రం చేయడానికి



సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. పెదచెరువుకు సరైన ఆనకట్ట ను ఏర్పాటు చేయాలని కోరారు. సమీపంలని ఫ్యాక్టరీలనుండి వచ్చేరసాయన వ్యర్థాలను వేరే వైపుకు మళ్ళించాలని కోరారు. సరస్సులోకి వచ్చే నివాస ప్రాంతాల మురుగునీటి ప్రవాహాన్ని అరికట్టాలన్నారు. సరస్సులోని స్వచ్ఛమైన నీటిని కాపాడాలని, పక్షలనురక్షించాలని, భూగర్భ,జల కాలుష్యాన్ని అరికట్టాలన్నారు. ప్రభ్వుం సర్వే నిర్వహించిప్రభుత్వ ఆస్తులను, ప్రైవేట్ పట్టా భూములను గుర్తించాలని ధర్నాలో వక్తలు కోరారు.

## రిజర్వేషన్ల విషయంపై ఢిల్లీకి వెళ్లిన తెలంగాణ బిసి నాయకులు

### బిసి ప్రజాప్రతినిదులను కలిసి సమస్య వివరాలు వెల్లడించిన జాజుల శ్రీనివాస్, కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కృషి చేస్తానన్న కామారెడ్డి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని, హామీని అమలు చేసే విధంగా చూడాలని కోరుతు తెలంగాణ బిసి సంక్షేమ సంఘం నాయకులు డిల్లీకి తరలి వెళ్లి తమ వాణిని వెల్లడించారు. ఈ సందర్భంగా డిల్లీలో నూతనంగా నిర్మించిన రాజ్యసభ భవనంలో అక్కడ ఏర్పాటు చేసిన గ్యాలరీలో రాజ్యాంగం గూర్చిన వివరాలను బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌలె జగన్నాదంలు వీక్షించి అక్కడ ఉన్న పలువురు ప్రజా ప్రతినిదులను కలిసి బిసి రిజర్వేషన్ల విషయంపై చర్చించారు.

### ఎన్జీఓస్‌కాలనీ గణేష్ దేవాలయంలో నేడు మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం - చండీహోమం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్జీఓస్ కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయంలో గురువారం మాసశివరాత్రి సందర్భంగా ఉదయం 7.30 గంటలకు మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం అర్చన, 10.00 గంటలకు చండీహోమం కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రలు కావాలని దేవాలయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి పి.వి.కె. సోమయాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో జరిగే విశేష కార్యక్రమాలలో పాల్గొనదలచిన భక్తులు 9390197132 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

### ఎస్ పీ నగర్‌లో స్టాం వాటర్ డ్రైన్ పనులు పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నూత నంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి పను లను బుధవారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలిం చారు. తొలుత సర్దార్ పటేల్ నగర్ లో 18 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ వరద నీటి ముంపు సమస్యలు నివారించడానికి సర్దార్ పటేల్ నగర్ లో అనేక పనులు పూర్తి చేశామన్నారు. భారీ వర్షం పడిన సమయంలో వీధి నెంబర్ 4లో సైతం రోడ్డు పైన ఉన్న కొన్ని ఇళ్లలోకి నీరు వస్తుండడంతో సమస్య తిరిగి ఉత్పన్నం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టామని తెలిపారు. తాము చేపట్టిన అభివృద్ధి పనుల కు వరద నీటి ముంపు సమస్యలు ఈ కాలనీ లో చాలావరకు తగ్గాయన్నారు. అనంతరం కార్పొరేటర్, బాలసరస్వతి నగర్, మారుతీన గర్ కాలనీలలో పర్యటించి ఇక్కడ నూతనం గా చేపడుతున్న బోర్ వెల్, బోర్ వెల్ మర మ్మత్తుల పనులను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్,ఏఈ నవీన్, స్థానికులు రమేష్, షాలిని, బుజ్జి, నవీ న్, రాములు, శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 'సుధాదేవి'కి స్వర నీరాజనం!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సాహితీవేత్త ,వంశీ అధజనేత డా.తెన్నేటి సుధాదేవికి శ్రీస్వర్ణ భారతి సంస్థ ఘననివాళులు అర్పించింది. జంటన గరాలకుచెందిన గాయనీ గాయకులు స్వరనీ రాజనంగా పాటలను ఆలపించి తెన్నేటికి నివాళులు అర్పిం చారు. మల్లెపూల వెంకటరమణ , దమయంతి, లలితారావు, సావిత్రీప్రభాకర్ ,ఆమంత, టీవీరావు, వైఎస్‌రామకృష్ణ,ఫణి తదితరులు పాల్గొన్నారు. వంశీరామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెన్నేటి వ్యక్తిత్వం, జీవితం గూర్చి వంశీప్రసంగించారు.



## ప్రభుత్వ భూమిపై అక్రమ పార్కింగ్ దందా!

### బంజారాహిల్స్ రోడ్ నెం.3లో వేల రూపాయల వసూళ్లు - ఎంఆర్ఓ మౌనం ఎందుకు?



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెం.3 వెనుకభాగంలో ఉన్న బర్త్‌ప్లేస్ హాస్పిటల్ సమీపంలో ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి పార్కింగ్ నిర్వహిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతి లేకుండా వాహనాలు నిలిపి, ప్రైవేట్ వ్యక్తులు వేల రూపాయల వరకు పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ అక్రమ పార్కింగ్ వ్యవహారం నెలలుగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్‌ఓ) నుంచి ఎలాంటి చర్యలు లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అక్రమ వసూళ్లపై అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూమిని కాపాడుతూ అక్రమాలను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నారు.

## సాయిఈశ్వరాచారి కుటుంబానికి 65వేలు ఆర్థికసహాయం అందించిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బీసీల విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ల కోసం ఆత్మబలిదానం విశ్వకర్మ ముద్దుబిడ్డ సాయి ఈశ్వరాచారి కుటుంబానికి అండగా నిలిచేందుకు విశ్వకర్మ నాలెడ్జ్‌సెంటర్ పక్షాన రూ.64,716 విరాళాలు సేకరించారు. జగద్గిరి గుట్టలోని సాయి ఈశ్వరాచారి కుటుంబసభ్యులను కలిసి విశ్వకర్మ నాలెడ్జ్‌సెంటర్ ప్రతినిధులు విరాళం మొత్తాని అందజేసారు. కూరెళ్ళ శివరామ్ ఆచారి(జాతీయ అధ్యక్షులు), కొండోజు ప్రవీణ్(తెలంగాణ అధ్యక్షులు), మునిగంటి త్రినాథాచారి(యువత విభాగం అధ్యక్షులు), నరేశ్‌చారి, నాగేంద్రాచారి, ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు. కుటుంబసభ్యులు మాట్లాడుతూ సాయి ఈశ్వరాచారి లక్ష్యం, ఆదర్శం వృధాకారాదని ఆకాంక్షించారు.తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన విశ్వకర్మ నాలెడ్జ్‌సెంటర్‌ప్రతినిధులను , వ్యవస్థాపకులు విశ్వనాథుల పుష్పగిరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టులు గుడి గణేష్,చిలుకూరు అఖిలేష్‌లకు సత్కారం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కోదాటి నారాయణరావు 112వ జయంతిని పురస్కరించుకుని గ్రంథాలయ అభివృద్ధికి సమాజ అభ్యున్నతికి, తెలంగాణఉద్యమానికి దోహదపడిన సీనియర్ జర్నలిస్టులు గుడి గణేష్ః, చిలుకూరు అఖిలేష్‌లకు కామన్ డయాస్ సంస్థ ఆత్మీయంగా సత్కరించింది. గ్రంథాలయాలు ప్రజల ఆదరణపొందేందుకు ప్రభుత్వాలు మరింతగా కృషిచేయాలని, పార్టీలకు అతీతంగా గ్రంథాలయాలు అందరివిగా ప్రచారం చేయాలని, కులమతాలు, పార్టీలకు అతీతంగా అందరూ గ్రంథాలయాల అభివృద్ధికి ముందుకురావాలని సత్కారం పొందిన జర్నలిస్టులు పిలుపునిచ్చారు. కోదాటి కుమారుడు కోదాటి యుగంధర్ జర్నలిస్టులను అభినందించారు!

# తలసేమియాను ఐక్యంగా తరిమికొడదాం



- తపస్య కళాశాల ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్
- దాదాపు 100 మంది విద్యార్థులు, తల్లిదండ్రుల రక్తదానం
- వరుసగా నాలుగవ సంవత్సరం నిర్వహణ
- బ్లడ్ క్యాంప్ ప్రారంభించిన డీజీఎం కృష్ణమూర్తి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నారాయణగూడ తపస్య కళాశాల, మహావీర్ ఇంటర్నేషనల్ తెలంగాణ సంయుక్తా ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీజీఎం కృష్ణమూర్తి , కళాశాల ప్రిన్సిపల్ రమా రవీందర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం డీజీఎం మాట్లాడుతూ, తల సేమియా.. సికిల్ సిల్ ఎనీమియాపై ప్రజలకు అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి సంవత్సరం 12 నుంచి 15 వేల మంది తల సేమియా రోగంతో పుడుతున్నారని అన్నారు. భవిష్యత్తు తరాలను రక్షించుకునేందుకు మనమందరం ఐక్యంగా తల సేమియాను సమాజం నుంచి పారదొలాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాధి నిర్మూలనకు బ్లడ్ రిలేషన్ ఉన్న వ్యక్తుల మధ్య వివాహాలను నిర్మూలించడమే ప్రధాన మార్గంగా సూచించారు. ప్రతి ఒక్కరూ హెచ్ బి ఏ 2 టెస్టును వివాహానికి ముందు లేదా ప్రెగ్నెన్సీ ప్లానింగ్ ముందు తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. దీని ద్వారా పుట్టబోయే భవిష్యత్ తరాలను ఈ వ్యాధి నుంచి కాపాడుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తమ కళాశాల ఆధ్వర్యంలో వరుసగా నాలుగవ ఏడాది తల సేమియా బాధితులకు అండగా ఉండేందుకు రక్తదానాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డొనేట్ చేస్తున్నారని చెప్పారు. తమ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు చదువులే కాకుండా సమాజ హితమైన కార్యక్రమాలలోను పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. తమ క్యాంపస్ నుంచి దాదాపు 100 మంది రక్తాన్ని దానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అమర్జిత్ కౌర్, కృష్ణారెడ్డి ,యాక్టివిటీస్ ఇంచార్జ్ సరితా మంగి, ఏవో సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.




# సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోండి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధప డుతు న్న నిరుపేదలు 'సీఎంఆర్ ఎఫ్' ను సద్వినియోగం చేసుకో వాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. నేరేడ్ మెట్ డివిజన్‌కు చెందిన జానకి దేవికి రూ. 4,00,000, వినాయక్ నగర్ డివిజన్‌కు చెందిన శరణ్య కు రూ.40,000 మంజూరైనాయి. సంబంధిత సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రాలను బుధవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీని యర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, తులసి సురేష్, ఫరీద్, కరీం, చందు, ఎంఆర్ శీను, సంపత్ యాదవ్, పేపర్ శీను, అరుణ్ సాయి, శివగౌడ్, జేకే సాయి గౌడ్, పరమేష్, నవీన్ రాజ్, నరేష్ గౌడ్, అవినాష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి డివిజన్‌ను రెండు డివిజన్‌లుగా విభజించాలి : బీఆర్ఎస్ పార్టీ డిమాండ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జనాభా ప్రాతిపదికన మౌలాలి డివిజన్ ను రెండు డివిజన్ లుగా విభజించాలని బీఆ ర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. బుధవారం ఆ పార్టీ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు, తెలంగా ణ ఉద్యమకారుడు మోనార్ భాగ్యానంద్ రావు, మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, డివిజన్ ఉపాధ్యక్షులు బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ దినేష్ కుమార్, మైనా రిటి నేత నవాబ్, రోలెక్స్ గణేష్ తదితరులు మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో అధికా రులను కలిసి, డీలిమిటేషన్ పై తమ అభ్యం తరం వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందజేశా రు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడు తూ మల్కాజి గిరి నియోజకవర్గంలో సమా న జనాభా, సమాన ఓటర్ల ప్రాతిపదికన వార్డుల విభజ న జరగలేదన్నారు.కొత్త చట్టం ప్రకారం ఒక్కో వార్డుకు 25 వేల నుంచి 30 వేల ఓట్ల వరకు ఉండాలనే నిబంధనలను ప్రభుత్వం నిర్దేశిం చిందన్నారు. కానీ దీనికి భిన్నంగా మల్కాజిగిరి సర్కిల్ అధికారులు తమ ఇష్టం వచ్చినట్లుగా డిలిమిటేషన్ చేశా రని వారు విమర్శిం చారు. ఇప్పటికే మౌలాలి 138 డివిజన్ లో సుమారు 60 వేల ఓట్లు, 90 వేల జనాభా ఉందన్నారు. డిలిమిటేషన్ లో భాగంగా ఈ డివిజన్ ను ఒక్క వార్డుగా నిర్ణయించడం అన్యాయమన్నారు. ఆర్టీసీ కాలనీ, ఉల్ఫత్ నగర్, కేసీఆర్ బస్తీ, పీబీ నగ ర్, ఓల్డ్ సఫిల్ గూడ, వెంకటేశ్వరనగర్, భర త్ నగర్, గాంధీనగర్, ఎంజే కాలనీ, గాయత్రీ నగర్, చందాబాగ్, ఎస్ పీ నగర్, ఓల్డ్ మౌలా లి, సాధుల్లానగర్, మౌలాలి దర్గా, కమాన్ బస్తీ, బాగ్ హైదర్ నగర్, యునాని ఆసుపత్రి ఏరియా, ఏపీ హెచ్ బీ కాలనీ, జవహర్ నగర్, హనుమాన్ నగర్ తదితర కాలనీలన్ని కలిపి కొత్తగా మౌలాలి డివిజన్ చేయాలని బీఆర్ ఎస్ నాయకులు కోరారు. మౌలాలి డివిజన్ విడ గొడితే గెలవలేమన్న భయంతో అధికా ర పార్టీ నాయకులు, అధికారులతో కుమ్మ క్కై మౌలాలి డివిజన్ ను విభజించనీయ కుండా తమకు అనుకూలంగా డివిజన్ ను పునర్వ్య వస్థీకరించారన్న అను మానాన్ని వారు వ్యక్తం చేశారు. మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లను అస్సలు విభజించకుండా యథాతథంగా ఎందుకు ఉంచారని వారు ప్రశ్నించారు. డిలిమిటేషన్ ప్రక్రియలో పారద ర్శకత లోపించిందని, ప్రజాస్వామ్య సూత్రాల కు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. వెంటనే ఈ రెండు డివిజన్ లను విభజించి పరిపాలన సౌలభ్యత కోసం ఈ రెండు డివిజన్ ల మధ్య అదనంగా మరో కొత్త డివిజన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ అంశంపై అధికారులు స్పందించి, డివిజన్ లను విభజించాలని బీఆ ర్ఎస్ నాయకులు సూచించారు.లేని పక్షంలో ప్రజలతో కలిసి బీఆర్ ఎస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# భారతదేశంలో తొలిసారి : డాక్టర్ బాత్రాస్ ద్వారా 'జో డెర్మా' చర్మ పునరుజ్జీవన చికిత్స ప్రారంభం

## హెూమియోపతి , ఎక్సోసోమ్ సాంకేతికతతో వృద్ధాప్య ఛాయలకు చెక్!




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారత దేశంలో ఆధునిక హెూమియోపతికి మార్గదర్శక సంస్థ అయిన డాక్టర్ బాత్రాస్,చర్మ సంరక్షణ రంగంలో సరికొత్త విప్లవానికి తెరలేపింది. దేశంలోనే మొట్టమొదటి నాన్-ఇంజెక్టబుల్ (సూదులు లేని) ఎక్సోసోమ్-ఆధారిత చికిత్స జో డెర్మా ను ఈరోజు హైదరాబాద్‌లో ప్రారంభించింది. జో డెర్మా ప్రత్యేకతలు: నొప్పిలేని చికిత్స: ఇది నాన్-ఇన్వాసివ్ నాన్-ఇంజెక్టబుల్ పద్ధతి. అంటే ఎటువంటి ఇంజెక్షన్లు లేకుండా చర్మానికి చికిత్స అందిస్తారు. ఎక్సోసోమ్ టెక్నాలజీ: నానో-పరిమాణ కణాలు చర్మం లోతైన పొరల్లోకి వెళ్లి, కణాల స్థాయిలో మరమ్మత్తులు చేస్తాయి. త్వరిత ఫలితాలు: కేవలం మూడు సెషన్లలోనే చర్మం ఆకృతి, టోన్ మరియు దృఢత్వంలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. ద్వంద్వ చర్య: ఎక్సోసోమ్‌లు బయటి నుండి చర్మాన్ని బాగు చేస్తే, హెూమియోపతి మందులు లోపలి నుండి హార్మోన్ల అసమతుల్యత మరియు ఒత్తిడి వంటి సమస్యలను పరిష్కరిస్తాయి. శాస్త్రీయ విధానం ఏఐ విశ్లేషణ: ఈ చికిత్సలో పెప్టైడ్స్, హైలురోనిక్ ఆమ్లం మరియు కొల్లాజెన్ వంటి శక్తివంతమైన పదార్థాలను ఉపయోగిస్తారు. ప్రతి రోగికి చికిత్స ప్రారంభించే ముందు ఏఐ (కృత్రిమ మేధ) ఆధారిత చర్మ విశ్లేషణ నిర్వహిస్తారు. దీని ద్వారా చర్మ రంధ్రాలు, పిగ్మెంటేషన్ మరియు వృద్ధాప్య ఛాయలను అంచనా వేసి, వారికి తగినట్లుగా వ్యక్తిగతీకరించిన చికిత్సను వైద్యులు అందిస్తారు. డాక్టర్ అక్షయ్ బాత్రా సందేశం: డాక్టర్ బాత్రాస్ హెల్త్‌కేర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అక్షయ్ బాత్రా మాట్లాడుతూ.. "భారతదేశంలో ఎక్సోసోమ్ ఆధారిత జుట్టు చికిత్సల విజయం తర్వాత, ఇప్పుడు చర్మ పునరుజ్జీవనం కోసం 'జో డెర్మా'ను పరిచయం చేయడం సంతోషంగా ఉంది. కాలుష్యం, ఒత్తిడితో కూడిన నేటి జీవనశైలిలో సురక్షితమైన, దుష్ప్రభావాలు లేని చికిత్సను అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. చికిత్స ముగిసిన తర్వాత, రోగులకు ఏఐ ద్వారా రూపొందించిన నివేదికను అందిస్తారు. ఇది చికిత్సకు ముందు మరియు తర్వాత చర్మ ఆరోగ్యంలో వచ్చిన మార్పులను శాస్త్రీయంగా చూపిస్తుంది.

# ఎస్సీ రిజర్వేషన్లలో అన్యాయం సరిదిద్దాలి

## గ్రూప్-3 ఎస్సీలకు 7% రిజర్వేషన్ కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి వినతిపత్రం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ హేతుబద్ధీకరణ చట్టం%-%2025 (చట్టం నెం.15 ఆఫ్ 2025)లోని సెక్షన్%-%3 ప్రకారం అన్ని షెడ్యూల్డ్ కులాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని పేర్కొంది. అయితే, ఆ ఉద్దేశానికి విరుద్ధంగా రిజర్వేషన్ల అమలులో సమన్యాయం లేకుండా, శాస్త్రీయత లేకుండా రోస్టర్ పాయింట్ల కేటాయింపులు జరుగుతున్నాయని %ఒమీ% నాయకులు ఆరోపించారు.ఈ విధానం వల్ల అత్యంత వెనుకబడిన గ్రూప్%-%1 షెడ్యూల్డ్ కులాలు, అలాగే గ్రూప్%-%3లోని షెడ్యూల్డ్ కులాలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ రామచంద్రరావు గారికి %ఒమీ% ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.రాబోయే శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని చర్చకు తీసుకువచ్చి, గ్రూప్%-%3లోని 26 షెడ్యూల్డ్ కులాలకు ప్రస్తుతం ఉన్న 5 శాతం రిజర్వేషన్‌ను 7 శాతానికి పెంచాలని, అలాగే 20లోపు రెండు రోస్టర్ పాయింట్ల కేటాయింపుకు తక్షణమే సవరణ చేయించాలని వారు డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమం ఆగదని %ఒమీ% నాయకులు స్పష్టం చేశారు.ఈ ఉద్యమంలో పాల్గొనే అన్ని మాల సంఘాలతో కలిసి పోరాడుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో %ఒమీ% రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్ల శ్రీనివాస్ రాజ్, రాష్ట్ర సలహాదారు సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నెం వీరాస్వామి, కార్యదర్శులు గజ్జెల ఆనంద్, సీతల అనిల్‌కుమార్, చామంతుల స్వామి, సలహాదారులు వెడ్డేటి రవి, గ్రేటర్ అధ్యక్షుడు నీరేడు మల్లేష్, మహిళా అధ్యక్షురాలు కవిత, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పత్తి శ్రవణ్, డివిజన్ అధ్యక్షులు రవి, శ్యామ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# లైబ్రరీల క్యాంపెయిన్ పోస్టర్ ఆవిష్కరణ




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఊరూరా గ్రంథాలయ స్థాపక కోసం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. క్యాంపెయిన్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం ఆవిష్కరించారు. స్టార్ట్ లైబ్రరీ, సేవ్ లైబ్రరీ అంటూ ఈ క్యాంపెయిన్ ప్రారంభిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు,తెలుగు విశ్వవిద్యాలయం కీర్తిపురస్కార గ్రహీత అనుముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హబ్సిగూడలో ప్రొ.కోదండరాం నివాసంలో ఈ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. వినోద్‌రెడ్డి, అందోజు నాగభూషణం, మంద అనిల్, సతీశ్, కొమ్మ కుమార్, కొమ్మ సతీశ్, ఎస్కే ఉస్మాన్‌పాష తదితరులు పాల్గొన్నారు. ప్రొ.కోదండరాము మాట్లాడుతూ విపంచి ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు.

### ఈనెల 20, 21వ తేదీల్లో హైటెక్ సిటీ దగ్గరలోని హైటెక్స్‌లో భారీ ప్రైజ్ మనీతో చెస్ పోటీలు

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : చెస్ ప్రేమికులను ఉర్రూతలూగించే రీతిలో, భారీ ప్రైజ్ మని తో ఈనెల 20, 21వ తేదీల్లో హైటెక్ సిటీ దగ్గరలోని హైటెక్స్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సందీప్ నాయుడు తెలిపారు. ఆయన జూబ్లీహిల్స్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఏకాగ్ర చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా ఇంటర్నేషనల్ చెస్ పోటీలను రంగం సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ప్రపంచస్థాయిలో జరుగుతున్న ఈ చెస్ పోటీలకు ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్స్ తో పాటు పలు దేశాల క్రీడాకారులు, జాతీయ, రాష్ట్రీయ క్రీడాకారులు హాజరై పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఏపీ గ్రాండ్మాస్టర్ లలిత్బాబుతో పాటు ఇతర టాప్ సీడ్ క్రీడాకారులు హాజరై చెసపోటీలను రసవత్తరం చేయనున్నారని చెప్పారు. చెస్ క్రీడలను అందరూ ఆదరించాలని, పోటీలను వీక్షించాలని కోరారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు చల్లగా ఉండాలి : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కాశీ విశ్వేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు చల్లగా ఉండాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. బుధవారం 132 జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్.రెడ్డి నగర్ ఫేజ్ -1 లోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ 17వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కాశీ విశ్వేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ వాసులంతా ఐక్యతతో ఒక్కతాటిపై ఉంటూ కాలనీ అభివృద్ధితో పాటు ఆలయ అభివృద్ధికి పాటుపడుతుండటం సంతోషకరమైన విషయమని అన్నారు. ఆ కాశీ విశ్వేశ్వర స్వామి దయా, కృపా కటాక్షాలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ ఎస్. గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.శంకర్, జి.భారతీ, టి. శివరామిరెడ్డి, దేవాలయ కోశాధికారి పి.రాము, లక్ష్మీ మోహన్, కాలనీ వాసులు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, సమ్మయ్య నేత, తోకల నగేష్ రెడ్డి, మధు, కాలే గణేష్, శ్రీకాంత్, బాల మల్లేష్, కుంట వేణు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్-న్యూ ఇయర్ వేడుకల వేళ సైబర్ కేటుగాళ్లపట్ల జాగ్రత్తగా ఉండాలి : నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. వి. అరవింద్ బాబు హెచ్చరిక

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోయే క్రిస్మస్,నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోయే అవకాశం ఉందని, ప్రజలు సైబర్ నేరగాళ్ళపట్ల అత్యంత అ ప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ వి. అరవింద్‌బాబు జారీ చేసిన ఓ ప్రకటనలో హెచ్చరించారు. పండుగ ఉత్సాహాన్ని ఆసరాగా చేసుకుని కొత్త తరహాలో మోసాలకు పాల్పడే అవకాశం ఉదని ఆయన పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు అనుసరించే మోసపూరిత పద్ధతులు ఇలా ఉన్నాయని ఆయన తెలిపారు. నకిలీ ఈవెంట్ అండ్ పార్టీ పాస్‌లు,న్యూ ఇయర్ పార్టీలు,కచేరీలు, పబ్‌లు,రిసార్ట్‌ల పేరుతో నకిలీ వెబ్‌సైట్లద్వారా తక్కువ ధరకు పాస్‌లు అమ్ముతూ మోసం చేస్తారన్నారు. ట్రావెల్స్,లక్కీ డ్రా స్కామ్స్,మీకు క్రిస్మస్ పండుగ బహుమతి లేదా లాటరీ తగిలిందని, వాట్సాప్,ఎస్.ఎం.ఎస్.ద్వారా లింకులు పంపి,ప్రాసెసింగ్ ఫీజు పేరుతో డబ్బులు కాజేస్తారన్నారు. నకిలీ డొనేషన్ల పేరిట అనాథశ్రయాలు, చర్చిలు లేదా చారిటీల పేరుతో నకిలీ యూపిఐ ఐడిలు సృష్టించి విరాళాల పేరిట దోచుకుంటారన్నారు. హోటల్ బుకింగ్ ఫ్రాడ్ పేరుతో ,పర్యాటక ప్రాంతాల్లో హోటళ్లు,రిసార్ట్‌లు బుక్ చేస్తామని నమ్మించి,నకిలీ వెబ్‌సైట్లద్వారా అడ్వాన్స్ పేమెంట్లు తీసుకుని మోసగిస్తారన్నారు. పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్ల పేరుతో పండుగ సీజన్‌లో ఈవెంట్ మేనేజ్‌మెంట్,డెలివరీ పనులంటూ నకిలీ ఉద్యోగ ప్రకటనలుఇచ్చి రిజిస్ట్రేషన్ ఫీజు పేరుతో డబ్బులు వసూలు చేసుకుని మోసగిస్తారన్నారు. ప్రజలు అపరిచిత వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, తెలియని ఏపికె ఫైళ్ళను డౌన్‌లౌడ్ చేయవద్దన్నారు. మీ బ్యాంక్ వివరాలు,ఓటిపి,పిన్,సివివి నెంబర్లను ఏవరితోను పంచుకోవద్దని, ఆఫర్లు,పార్టీ పాస్‌లు లేదా బుకింగ్‌లను కేవలం అధికారిక వెబ్‌సైట్లద్వారా మాత్రమే నిర్ధారించుకోవాలన్నారు. తెలియని క్యూ ఆర్ కోడ్‌లను స్కాన్ చేయవద్దని, గుర్తు తెలియని యూపిఐ రిక్వెస్ట్‌లను ఏట్టి పరిస్థితుల్లోను అంగీక రించవద్దని, ముఖ్యంగా ఖాతాలకు టూ - ఫ్యాక్టర్ అథెంటికేషన్ ఏనేబుల్ చేసుకోండని, వృద్ధులు, యువత సైబర్ మోసాలపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురిఅయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేయాలని, లేదా తమ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని డి.సి.పి. అరవింద్‌బాబు తెలిపారు. స్క్రీన్ షాట్లు,లావాదేవీల వివరాలు,ఫోన్ నంబర్లను ఆధారాలుగా భద్రపరుచుకోవాలని ఆయన కోరారు.




# విద్యార్థులు కష్టపడి చదవాలి

**- న్యూ ఎరా రజతోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే ముఠా గోపాల్**

**- ఘనంగా రవీంద్రభారతిలో న్యూ ఎరా రజతోత్సవ వేడుకలు**







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17 : విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోదించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆకాంక్షించారు. న్యూ ఎరా జూనియర్ కాలేజ్ 25వ సంవత్సర సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు రజతోత్సవం పేరిట రవీంద్ర భారతిలో నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఠాగోపాల్ పాల్గొని ప్రొఫెసర్ ఎస్ ఐలయ్య , కళాశాల డైరెక్టర్ శ్రవణ్ కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు ఆయా రంగాలలో రాణించాలని సూచించారు. ప్రొఫెసర్ ఐలయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు మారి తమ ఉజ్వలమైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. చిన్న, చిన్న సమస్యలకు విద్యార్థులు ఆందోళనకు గురి కావోద్దని ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. పిల్లలు చిన్నతనం నుంచే తల్లిదండ్రులకు గౌరవించాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆయా రంగాలలో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. సమాజంలో మార్పులకు అనుగుణంగా ప్రతి విద్యార్థి టెక్నాలజీని అందుపుచ్చుకొని రాణించలన్నారు.



అనంతరం అత్యుత్తమైన మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రాంనగర్ కార్పొరేటర్ రవి చారి, కళాశాల కరస్పాండెంట్ నాగిరెడ్డి, కళాశాల సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని హనుమాన్ ఆలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం బుధవారం ఎంతో వైభవంగా నిర్వహించారు. మల్లంపేట్ నుండి శబరికి బయలుదేరుతున్న అయ్యప్ప స్వాముల వారి ఇరుముడి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ హాజరై అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి దీక్షలు చేసి శబరికి వెళ్లి ఇరుముడి సమర్పిస్తున్న సందర్భంగా శబరికి క్షేమంగా వెళ్లి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ భవనాన్ని గ్రంథాలయంగా మార్చండి

**గ్రంథాలయ ఛైర్మన్ కు పులిపాటి రాజేశ్ కుమార్ వినతి**



చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్పురా నియోజకవర్గంలో పరిధిలో నిరుపయోగంగా ఉన్న పాత కాల పత్తర్ పోలీస్ స్టేషన్ ను గ్రంథా లయముగా మార్చాలని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి ని కలసి బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. బుధవారంనాడు చిక్కడపల్లి లోని సిటీ గ్రంథాలయం లోని కార్యాలయంలో హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్ జాకీర్ హుస్సేన్ కలిసి పులిపాటి రాజేశ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. కాలపత్తార్ పోలీస్ స్టేషన్ కు కొత్త భవనం నిర్మించారని, పాత భవనం నిరుపయోగంగా ఉందని వాటిని గ్రంథాలయంగా మార్చాలని ఆయన కోరారు. బహదూర్పురా నియోజకవర్గంలో ప్రస్తుతం గ్రంధాలయ కొరత ఉన్నదని, చుట్టుపక్కలో ఉన్న చార్మినార్ నియోజకవర్గం లో సుమారు 6 గ్రంథాలయాలు ఉన్నప్పుడు బహదూర్పుర నియోజకవర్గానికి గ్రంధాలయాలను కేటాయించి విద్యార్థులకు, పాఠకులకు ఎంతో మేలు జరుగుతుందని ఛైర్మన్ కు ఆయన వివరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఛైర్మన్ స్పందిస్తూ నిరుపయోగంగా ఉన్న కాలపత్తర్ పోలీస్ స్టేషన్ ని తక్షణమే పరిశీలించి నూతన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసే విధంగా చూడాలని గ్రంథాలయ సెక్రటరీకి ఆదేశాలు జారీచేశారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072